





క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

- ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు



పైడిరాజును అభినందిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. ఇటీవల ప్రకాశం జిల్లాలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకంతో పాటు మూడు వెండి పతకాలు సాధించిన పూతికపేటకు చెందిన విద్యుత్ ఉద్యోగి పైడిరాజును ఎమ్మెల్సీ తన స్వగృహంలో ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, పైడిరాజు భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సీఎం జగనన్న క్రీడారంగంలో నూతన అధ్యాయానికి తెరలేపారన్నారు. గ్రామాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించడంతో పాటు ప్రజలందరూ ఆరోగ్యంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్న సంకల్పంతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో క్రీడా పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపికైన వారికి ప్రభుత్వమే ప్రత్యేక శిక్షణ అందించి నాణ్యమైన క్రీడాకారులగా తీర్చిదిద్దేందుకు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. అనంతరం పలువురు క్రీడాకారులు నెల్లిమర్లలో షటిల్ బ్యాడ్మింటన్ స్టేడియం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీను కోరారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మణరావు, శివ, శ్రీను, శేఖర్, దవళ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



నినాదాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

నెల్లిమర్ల: మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ నాయకుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో వద్ద మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నగర పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రామారావు మాట్లాడుతూ.. కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి. బాబూరావు, బి. హరిబాబు, జె. శ్రీను, బి. రాము, టి. లక్ష్మి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.





























క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామికి లక్ష తులసీ దళార్చన


స్వామి వారికి లక్షతులసీ దళాలతో అర్చన చేస్తున్న అర్చకులు


స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

గజపతినగరం: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక రామాలయంలో కళ్యాణ వేంకటేశ్వర స్వామికి అర్చకులు పి.శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ఆదివారం లక్షతులసీ దళాలతో అర్చన చేశారు. అంతకుముందు స్వామివారికి సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అప్పారావు

గజపతినగరం: సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పురం అప్పారావు ఆధ్వర్యంలో మండ ల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆస్పత్రి సమీపంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కార్మికులు, పేదల సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. వ్యవసాయ అసంఘ టిత రంగ కార్మికులకు, పేదలకు ఎర్ర జెండా అండగా ఉంటుందని అన్నారు. సీపీఐ నాయకులు ఏ.జగదీష్, ఆదినారాయణ, బి.నాని, హరిత, సునీత, నారాయణమ్మ, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

స్పందించారు.. సరిచేశారు


విద్యుత్ స్తంభాన్ని సరి చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్

గజపతినగరం: మిచాంగ్ తుఫాన్ వల్ల వీచిన ఈదురు గాలులకు మండలంలోని పాతశ్రీరంగరాజపురం గ్రామ సమీపంలోని ఓ విద్యుత్ స్తంభం పంట పొలంలో కూలిపోయింది. ఈ సమస్యపై 'విద్యుత్ స్తంభం సరిచేయరూ' శీర్షికతో సాక్షిలో ఆదివారం వార్త ప్రచురితమైంది. దీనికి విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. స్థానిక విద్యుత్ శాఖ ఏఈ కృష్ణమూర్తి సిబ్బందితో కలిసి ఆదివారం అక్కడికి చేరుకుని విద్యుత్ స్తంభాన్ని సరి చేశారు.

ట్రాఫిక్‌కు అంతరాయం


పెదమానాపురం రైల్వే గేట్ వద్ద నిలిచిపోయిన వాహనాలు

దత్తిరాజేరు: ఒడిశా నుంచి విశాఖపట్నానికి వెళుతున్న ఓ లారీ సాంకేతిక కారణంతో మండలంలోని పెదమానా పురం రైల్వే గేట్ వద్ద జాతీయ రహదారిపై నిలిచిపోవడంతో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అయింది. ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో లారీ బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. దీంతో కిలో మీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు గంటలకొద్దీ ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడంతో ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న పెదమానాపురం ఎస్‌ఐ శిరీష అక్కడికి చేరుకుని జేసీబీ సహాయంతో లారీని పక్కకి తొలగించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీ సభ్యులు వీరే..

నెల్లిమర్ల రూరల్:

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీ సభ్యులుగా పలువురు నేతలను నియమిస్తూ పార్టీ కార్యాలయం నుంచి ఆదివారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. నెల్లిమర్ల మండల అధ్యక్షుడిగా చనమళ్ల వెంకటరమణ.. ఉపాధ్యక్షుడిగా గుంటమాని రాజబాబు.. ప్రధాన కార్యదర్శులగా జమ్ము ఆదినారాయణ, సంచాన సూరిబాబు, కర్రోతు వెంకటరమణ.. కోశాధికారిగా పాలూరి తిరుపతిరావు.. కార్యదర్శులుగా మొయిద ఆదినారాయణ, మీసాల తాతినాయుడు, గవిడి వెంకటరావు, సంచాన లక్ష్మణరావు, మహంతి పైడినాయుడు.. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కర్రోతు రాజినాయుడు, మొయిద అక్కోజీ, తర్లాడ శంకరరావు, తాడ్డి రమణ, గురాన లక్ష్మణరావు, పిన్నింటి శ్రీను, తోట వెంకటరమణ, కురిమినేపల్లి శ్రీనివాసరావు, దన్నాన రమణ, శ్రీను, రాజు, గురాన అప్పారావు, కోరాడ శ్రీను, కల్యాణ సత్యనారాయణ, లెంక నారాయణరావు నియమితులయ్యారు.


నడిపేన శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు


అలమండ అప్పల రాజు, ఉపాధ్యక్షుడు


బంటుపల్లి వాసుదేవ రావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, డెంకాడ


చిక్కాల సాంబశివ రావు, నగర పంచాయతీ అధ్యక్షుడు

డెంకాడ మండల అధ్యక్షుడిగా వాసుదేవరావు..

డెంకాడ: వైఎస్సార్‌సీపీ డెంకాడ మండల అధ్యక్షుడిగా బంటుపల్లి వాసుదేవరావు కొనసాగిస్తూ పార్టీ నాయకత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉపాధ్యక్షులుగా బుగత రమణ, బడుకొండ రామునాయుడు.. జనరల్ సెక్రెటరీగా పిట్టా అప్పారావు, కోరాడ కోటినాయుడు, యర్నింటి కృష్ణ..సెక్రటరీలుగా వాళ్లె వెంకటరావు, తొత్తడి శ్రీనివాసరావు, కలిశెట్టి బాలాజీ, బలసా అప్పారావు, కంది త్రిమూర్తులు, అట్టాడ వెంకటరమణ, కోరాడ నాగభూషణం, గండిబోయిన ఆది, బమ్మిడి అప్పలస్వామినాయుడు నియమితులయ్యారు.

భోగాపురం కమిటీ...

భోగాపురం: వైఎస్సార్సీపీ మండల ప్రెసిడెంట్‌గా ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి.. వైస్ ప్రెసిడెంట్లుగా పిడుగు రాంబాబు, దాసరి చంద్రశేఖర్.. జనరల్ సెక్రటరీలుగా దాట్ల శ్రీనివాసరాజు, కొమ్మూరు సుభోషణరావు, మైలపల్లి అప్పలకొండ.. ట్రెజరర్‌గా బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. సెక్రటరీలుగా అడపా ప్రసాద్, కిలారి వెంకటరమణ, కర్రోతు శ్రీనివాసరావు, కుంచం సూరప్పారావు, చిత్ర ఆనందరావు.. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సుగ్గు రాము, దల్లి శ్రీనివాసరావు, నడుపూరి నరసింహనాయుడు, కొండపు శ్రీనివాసరెడ్డి, సూరడ చిన్నారావు, ఏరుబోతు పైడినాయుడు, నడుపూరి శ్రీనివాసరావు, కోరాడ అప్పన్న, మైలపల్లి ఎల్లారావు, కొమ్మ సీతంనాయుడు, సవరవిల్లి శ్రీనివాసరావు, ఊడికల గురువులు, చిప్పాడ సూర్యనారాయణరావు, గరే సంజీవరావు, కొల్లి శ్రీనివాసరావు నియమితులయ్యారు.

పూసపాటిరేగ కమిటీ సభ్యులు..

పూసపాటిరేగ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్‌గా పతివాడ అప్పలనాయుడు నియమితులయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌లుగా వాసుపల్లి అప్పన్న, దారపు లక్ష్మణరెడ్డి, పుప్పాల లక్ష్మీనారాయణ.. జనరల్ సెక్రటరీలుగా యడ్ల రామకృష్ణ, శాంతాటి శ్రీనివాసరావు, మొంగం నాగబాబు.. ట్రెజరర్లుగా రౌతు వెంకట సత్యనారాయణ, అప్పారావు.. సెక్రటరీలుగా సురేష్‌రెడ్డి, బందపు రామారావు, తాటిశెట్టి సూర్యనారాయణ, పిన్నింటి ఎల్లంనాయుడు, కంది వెంకటరమణ.. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఆకుల మహాలక్ష్మినాయుడు, లంకలపల్లి రాజారావు, పిన్నింటి నారాయణరావు, శంబాన సూర్యనారాయణ, కోరాడ మహేష్, పులప కోటేశ్వరరావు, బర్రి దాసు, దాడిశెట్టి గోవిందరావు, ఇజ్జిరోతు రాఘవనాయుడు, దారపు గున్నారెడ్డి, పల్ల అప్పలనాయుడు, లంకలపల్లి వెంకటరాజు, మామిడి అప్పయ్యమ్మ, సునీత, బొడ్డు ఎల్లాజీ, గొంప సన్యాసిరావులను పార్టీ అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.

నగర పంచాయతీ అధ్యక్షుడుగా చిక్కాల

నెల్లిమర్ల: వైఎస్సార్‌సీపీ నగర పంచాయతీ నూతన కమిటీని పార్టీ అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అధ్యక్షుడిగా చిక్కాల సాంబశివరావు.. ఉపాధ్యక్షులుగా నల్లి శ్రీను, సారిపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శులు తుమ్ము వెంకటరమణ, అవనాపు విజయ్‌భాస్కర్, ఇడదీసి శ్రీనివాసరావు.. ట్రెజరర్ బుగత శ్రీను.. కార్యదర్శులు మద్దిల వెంకటరమణ, మద్దిల కృష్ణారావు, చిక్కాల లోకేష్, రవ్వా నాగేంద్రవర్మ, మహంతి అప్పలనాయుడు, బూర సత్యనారాయణ.. ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రాయి త్రినాథ్, మద్దిల రాజారావు, కాళ్ల మహేష్, మాతా నరసింగరావు, బోని మధు, బేతా ప్రసాద్, పైల చిరంజీవి, బొబ్బిలి రామారావు, కొట్యాడ రాము, విసినిగిరి త్రిమూర్తులు, కొలుసు శ్రీను, బంగారి సూరిబాబు, బేపల సురేష్, శీర కోటేశ్వరరావు, సూరబత్తుల చిట్టిబాబు నియమితులయ్యారు.

విజయనగరం మండల అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

విజయనగరం రూరల్: విజయనగరం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నడిపేన శ్రీనివాసరావు.. ఉపాధ్యక్షులుగా నారంశెట్టి సత్తిరాజు, అలమండ అప్పలరాజు.. జనరల్ సెక్రటరీలుగా బూడి ప్రవీణ్, రెడ్డి ఆదినారాయణ, పైలా గురుమూర్తిలను నియమించారు. అలాగే కార్యదర్శులుగా లెంక జగ్గునాయుడు, దువ్వ దుర్గరాజు, బోడసింగి రామరత్నం, పాసి అప్పలనాయుడు, దాసరి ప్రకాష్, రెడ్డి బంగారునాయుడు.. కార్యనిర్వాహక సభ్యులుగా కంది నాగలక్ష్మి, కంది జగదీశ్వరి, అల్లు గౌరి, ఎస్.ఆదిలక్ష్మి, సిరిపురపు కాంత, మజ్జి వెంకటనారాయణ, పల్లి నారాయణరావు, అబోతుల సురేష్, కునుకు శోభారాణి, బడుకొండ లక్ష్మి, రంధి రమాదేవి, పోలిపల్లి ఆదిలక్ష్మి, సువ్వాడ కృష్ణవేణి, సారిక పైడిరాజు, గెద్ద బంగారునాయుడులను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘువర్మ

అమృత భారత్ ఆగమనం

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని మాల్డా టౌన్ నుంచి బెంగళూరు మధ్య కొత్తగా ప్రవేశ పెట్టిన అమృత భారత్ ఎక్స్‌ప్రెస్ విజయనగరం జిల్లా రైల్వేస్టేషన్‌కు ఆదివారం చేరుకున్న దృశ్యాలు - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం


ప్లాట్‌ఫారం మీదకు చేరుకుంటున్న రైలు


రైలులో ఆనందంతో ప్రయాణిస్తున్న ప్రయాణికులు

ఐకమత్యంతో సేవా కార్యక్రమాలు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీజీ ఈశ్వరరావు, తదితరులు

- శిష్టకరణ సంఘ జిల్లా అధ్యక్షుడు ఎంపీజీ ఈశ్వరరావు

విజయనగరం టౌన్: శిష్టకరణ సంఘ సభ్యులందరూ ఐకమత్యంతో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంఘ జిల్లా అధ్యక్షుడు ఎంపీజీ ఈశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక బృందావనం అపార్ట్‌మెంట్‌లో కులస్తుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ఓటీసీ సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల నిర్వహించిన వివాహ పరిచయ వేదిక పుస్తకం, నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బగ్గం సుధాకర్ పట్నాయక్, జిల్లా కోశాధికారి వంద్రాంగి వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎల్.ప్రభాత్‌కుమార్, ఏటీ.వరప్రసాద్, జోగారావు, పరమేశ్వరరావు, గోవింద సుధాకర్, కె.సంగీత, పట్టణ అధ్యక్షుడు సంజీవరావు, త్యాడ ప్రసాద్, బలివాడ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నరసింహస్వామి ఊరేగింపు


నరసింహస్వామిని ఊరేగిస్తున్న దేశపాత్రునిపాలెం గ్రామస్తులు

కొత్తవలస: మండలంలోని దేశపాత్రునిపాలెం గ్రామంలో వరహాలక్ష్మీ నరసింహస్వామి రథం ఊరేగింపు ఆదివారం వైభ వంగా సాగింది. ప్రతీ ఏడాది ఇదే రోజున వరలహాలక్ష్మినరసింహస్వామిని సింహాద్రి అప్పన్న మాలధారులతో కలిసి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు. స్థానిక బంగారమ్మ గుడి నుంచి గ్రామం వరకు ఊరే గింపును గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దేవతామూర్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.


ఊరేగింపులో విశేషంగా ఆకట్టుకున్న దేవాతామూర్తుల వేషధారణ

ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం


కుళాయిల పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- ఎస్.కోట నియోజకవర్గంలో రూ.216 కోట్లతో కుళాయిల పనులు
- ఇప్పటికే 80శాతం పనులు పూర్తి
- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: ఇంటింటికీ సమృద్ధిగా రక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయిలను ఏర్పాటు చేస్తోంద ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని చింతలపాలెం సచివాలయం పరిధిలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.36. 50 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఇంటింట కుళాయిల పనులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదివారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా జల జీవ న్ మిషన్ పేరిట గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తు న్నారన్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తూ తాగునీటి సమస్యకు చెక్ పెట్టారన్నారు. ఎస్. కోట నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింట కుళాయి ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.216 కోట్లు మంజూరు చేసిందని తెలి పారు. ఇప్పటి వరకు దాదాపు 80శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు.చింతలపాలెం గ్రామంలో ఇంటింట కుళాయిల ఏర్పా టుకు రూ.36.50 లక్షలు, తాగునీటి ట్యాంకులు ఏర్పాటుకు రూ.1.15 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, పార్టీ నాయకులు పల్లా భీష్మ, మేలాస్త్రి అప్పారావు, అమ్మా శ్రీనివాసరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

యువజన విభాగం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ


ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడును సత్కరిస్తున్న హరీష్, కృష్ణారావు

నెల్లిమర్ల: వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నగర పంచాయతీ యువజన అధ్యక్షుడిగా నియమితులైన కారుకొండ హరీష్ ఆధ్వర్యంలో 100 మంది యువజన కార్యకర్తలతో కలిసి నెల్లిమర్లలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డెంకాడ మండలంలోని మోపాడలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ కారుకొండ వెంకటకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర సందడి


రంగుల విక్రయాలు

గజపతినగరం: నూతన సంవత్సరం నేపథ్యంలో మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం సందడి నెలకొంది. వీధు ల్లో రంగుల దుకాణాలు వెలశాయి. బేకరీల వద్ద కేకులు విక్రయాలు జోరుగా సాగా యి. మహిళలు ఇళ్ల ముంగిట రంగవల్లికలు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. యువత అర్ధరాత్రి కేకులు కట్ చేశారు.

రూ.2.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం


ఇందిరమ్మ కాలనీలో కొత్తగా సీసీ రోడ్డు వేస్తున్న దృశ్యం

రాజాం: పట్టణ పరిధిలోని సారధి వార్డులో ఉన్న ఇందిరమ్మ కాలనీలో రూ.2.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం ఆదివారం చేపట్టారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధుల తో ఈ నిర్మాణం చేశామని మున్సిపల్ ఏఈ భాగ్యలక్ష్మి తెలిపారు. మిగిలిన వార్డు ల్లో నెలకొన్న స మస్యలను కూడా ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామన్నారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి


కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ అప్పారావు

మెరకముడిదాం: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కేసలి అప్పారావు సూచించారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని(కేజీబీవీ) ఆదివారం ఆయన సందర్శించారు. ముందుగా పదో తరగతి, ఇంటర్మీడియట్ తరగతి గదులకు వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. కేజీబీవీలో వసతులు, భోజన సదుపాయాలపై ఆరా తీశారు. పబ్లిక్ పరీక్షలకు సమయం సమీపిస్తున్నందున ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. పాఠ్యాంశాల్లో సందేహాలు ఉంటే టీచర్ల ద్వారా నివృత్తి చేసుకోవాలని, ఒత్తిడిని అధిగమిస్తేనే మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థినులకు సులభం గా అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. అనంతరం వసతి గృహ వంటగదిలో వంట సరుకులను పరిశీలించారు. వంట నిర్వాహకులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థినులకు నాణ్యమైన, రుచికర భోజనం అందించాలని సూచించారు.


వంట సరుకులను పరిశీలిస్తున్న అప్పారావు

పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయండి


మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ రమణ

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ అన్నారు. గొట్లాం గ్రామ సచివాలయంలో గ్రామ వలంటీర్లతో ఆదివారం సమావేశ మ య్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ క్యాలెండర్ ప్రకారం పథకాల ద్వారా ప్రజలకు నూతన సంవత్సరంలో కలగనున్న లబ్ధిని వివరించాలని చెప్పారు. జనవరిలో వైఎస్సార్ ఆసరా,చేయూత పథకాల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయనుందని, అలాగే రూ.3 వేలకు పెంచిన సామాజిక పింఛన్‌ను లబ్ధిదారులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్లాస్టిక్ అంతం...
మాటలకే పరిమితం

- నిషేధం విధించినా నగరంలో యథేచ్ఛగా విక్రయాలు, వినియోగం
- తూతూమంత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్న అధికారులు


సింగిల్ యూజ్ పాలిథిన్ కవర్లు


నగరంలో రింగ్‌రోడ్ ప్రాంతంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

విజయనగరం: పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ సంచుల విక్రయాలు నగరంలో యథేచ్ఛగా సాగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకసారి వాడి పడేసిన (సింగిల్ యూజ్) ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం విధించాయి. వాటిని ఎవరైనా తయారు చేసినా, విక్రయాలు జరిపినా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలున్నాయి. అయితే విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు డీలర్లు పక్క రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున నిషేధిత పాలిథిన్ కవర్లను తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. సంబంధిత అధికారులు అడపాదడపా దాడులు చేసి, జరిమానాలు విధించి చేతులు దులుపుకొంటున్నారే తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

చట్టం కఠినం.. అమలుపై ఉదాసీనం

ప్లాస్టిక్ వ్యర్థాలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం కఠిన చట్టం చేసింది. గతేడాది జులై నుంచి ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, కప్పులు, ఫోర్కులు, ట్రేలు, ఇయర్ బడ్స్, బెలూన్స్, ఐస్‌క్రీమ్ స్టిక్స్, స్ట్రాలు, తదితర వస్తువుల తయారీ, రవాణా, వినియోగాన్ని నిషేధించింది. పాలిథిన్ కవర్లలో అతి తక్కువ మందం ఉండే వాటిని వాడరాదని స్పష్టం చేసింది. మొదట్లో 75 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లపై నిషేధం ఉండగా.. గతేడాది డిసెంబరు 31వ తేదీ నుంచి 120 మైక్రాన్ల కన్నా తక్కువ వాటిని సైతం నిషేధిత జాబితాలో చేర్చింది. 120 మైక్రాన్ల కన్నా ఎక్కువ మందం ఉన్న పాలిథిన్ కవర్లను వినియోగించాలన్నా వాటిపై టీఎస్‌పీసీబీ ముద్ర ఉండాలని స్పష్టం చేసింది. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై గతంలో అధికారులు ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. అయినా పాలిథిన్ బ్యాగులు, ప్లాస్టిక్ వస్తువులు మార్కెట్లలో విచ్చలవిడిగా లభిస్తున్నాయి.

పట్టుబడితే భారీగా జరిమానాలు..

నిషేధించిన ప్లాస్టిక్ సంబంధిత వస్తువులను తయారు చేసినా, విక్రయించినట్లు పట్టుబడినా భారీగా జరిమానాలు విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటిసారి పట్టుబడితే రూ. లక్ష జరిమానా విధించి వస్తువులను స్వాధీనం చేసుకోవాలి. అదే వ్యాపారి రెండోసారి పట్టుబడితే రూ.2 లక్షల జరిమానాతో పాటు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి దుకాణాన్ని మూసివేయాల్సి ఉంటుంది. అదే వ్యక్తులు వాటిని వినియోగిస్తూ దొరికితే రూ.500 జరిమానా చెల్లించాలి. ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలను మురుగు కాల్వల్లో, చెరువుల్లో పడేస్తే రూ.5 వేల జరిమానా విధిస్తారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో కాల్చితే రూ. 25 వేల జరిమానా విధించే అధికారం అధికారులకు ఉంది. ఈ కార్యాచరణను పకడ్బందీగా అమలు చేసేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినా.. ప్లాస్టిక్ విక్రయాలను అరికట్టడంలో విఫలమవుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

వ్యాపార అనుమతి రద్దు చేస్తాం

నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విక్రయించరాదని వ్యాపారులకు అవగాహన కల్పించాం. ఆకస్మిక తనిఖీలు చేసి భారీగా జరిమానాలు విధిస్తున్నాం. ఇప్పటికే చాలాసార్లు దాడులు నిర్వహించి, నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకుని జరిమానా విధించాం. రెండోసారి పట్టుబడితే వ్యాపార అనుమతులను రద్దు చేస్తాం.

– రెడ్డి శ్రీరాములనాయుడు,
కమిషనర్, విజయనగరం కార్పొరేషన్.

అధ్వానంగా మరుగుదొడ్లు


తలుపుల్లేని మరుగుదొడ్లు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని బొప్పడాం వసతి గృహంలో మరుగుదొడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ఈ వసతిగృహంలో సుమారు 100 మందికి పైగానే విద్యార్థులు ఉన్నారు. మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడంతో ఆరు బయటకు వెళ్లాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

నెల్లిమర్ల రూరల్:

ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పూతికపేట సర్పంచ్ లెంక మంగమ్మ, వైఎస్సార్‌సీపీ నేత గోవింద అన్నారు. గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు సహకారంతో గ్రామంలో సిమెంట్ రహదారులు, డ్రైన్లు నిర్మించామన్నారు. గ్రామస్తుల ఆకాంక్ష మేరకు త్వరలోనే కమ్యూనిటీ భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న సర్పంచ్ మంగమ్మ, గ్రామ పెద్దలు